

manisakshiteluguda liy@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

సంప్రదించండి 96184 67971

సంపుటి : 03 , సంచిక :262 , సోమవారం మే 18 , 18-05-2026 , పేజీలు : 4, వెల : రూ 2, పబ్లిషర్స్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

Published from : Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur ,Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem,

భారత్‌కు చేరుకున్న మరో ఎల్‌పీజీ ట్యాంకర్



మరో ఎల్‌పీజీ ట్యాంకర్ భారత్‌కు చేరుకుంది. మే 13న హోర్ముజ్ జలసంధిని దాటిన ఈ ట్యాంకర్ తాజాగా కాండ్లా పోర్టుకు చేరుకుంది.ఇంటర్నెట్ డెస్క్: మరో ఎల్‌పీజీ ట్యాంకర్ భారత్‌కు తాజాగా చేరుకుంది. 23 వేల టన్నుల ఎల్‌పీజీ గ్యాస్‌తో వచ్చిన ట్యాంకర్ గుజరాజ్‌లోని కాండ్లా పోర్టుకు చేరుకుంది. మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉన్న ఈ ట్యాంకర్ మే 13న హోర్ముజ్ జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.మరోవైపు, పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు పెరగడంతో భారత్‌పై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. దేశీయంగా ఇంధన ధరలు పెరగడంతో ఆహార ఉత్పత్తుల ధరలు కూడా పెరిగాయి. కమర్షియల్ సిలిండర్ ధరల పెంపుతో పలు రెస్టారెంట్స్‌లో ఆహారాల ధరలు 47 శాతం మేర పెరిగినట్టు జాతీయ మీడియాలో కథనాలు



నీట్ యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి నిప్పులు చెరిగారు. ప్రధాని మోదీకి పలు ప్రశ్నలు సంధిస్తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

నీట్ యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి నిప్పులు చెరిగారు. ప్రధాని మోదీకి పలు ప్రశ్నలు సంధిస్తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఢిల్లీ: నీట్ యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. పేపర్ లీక్ ఘటనపై ప్రతిపక్ష పార్టీలు, విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై నిప్పులు చెరిగారు. తాజాగా ప్రధాని మోదీకి మరోసారి పలు ప్రశ్నలు సంధిస్తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా సంబంధిత కేంద్ర మంత్రి రాజీనామా చేయకపోవడం, ప్రధాని మౌనంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.'నీట్ 2024 పేపర్ లీక్ అయింది. పరీక్ష రద్దు కాలేదు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయలేదు. సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. ఘటనపై నిజానిజాలు తేల్చేందుకు కేంద్రం కమిటీని కూడా ఏర్పాటు చేశారు. నీట్ 2026లోనూ పేపర్ లీక్ అయింది. పరీక్ష రద్దు అయింది. అయినా సంబంధిత కేంద్ర మంత్రి రాజీనామా చేయలేదు. సీబీఐ మళ్లీ దర్యాప్తు చేస్తోంది. మరో కమిటీని ఏర్పాటు చేయనున్నారు.మోదీ గారూ.. దేశం మిమ్మల్ని కొన్ని

జూన్ 2 నుంచి
కొత్త పెన్షన్లు: మంత్రి వివేక్ వెంకటస్వామి



ఈ ఏడాది జూన్ 2వ తేదీ నుంచి కొత్త పెన్షన్లను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ హయాంలో ఒక్క పెన్షన్ కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.



పోక్సో చట్టం కింద బండి భగీరథ్ అరెస్ట్ అయిన నేపథ్యంలో ఈ కేసు నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని ప్రధాని మోదీని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు.

పోక్సో చట్టం కింద బండి భగీరథ్ అరెస్ట్ అయిన నేపథ్యంలో ఈ కేసు నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని ప్రధాని మోదీని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్, మే 17: పోక్సో చట్టం కింద బండి భగీరథ్ అరెస్ట్ అయిన నేపథ్యంలో ఈ కేసు నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని ప్రధాని మోదీని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎల్ బీ నగర్‌లో నిర్వహించిన 'నా బూత్.. నా భవిష్యత్తు' కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. ప్రధాని మోదీ 'బేటీ పడావో.. బేటీ బచావో' అంటున్నారన్నారు. కేవలం ఇది నినాదాలకే పరిమితమైతే న్యాయం జరగదని

తెలంగాణ హైకోర్టు సీజే కుమారుడి
వివాహ రిసెప్షన్ కు హాజరైన రేవంత్ రెడ్డి



ఢిల్లీలో తెలంగాణ హైకోర్టు సీజే అపరేష్ కుమార్ సింగ్ కుమారుడి వివాహ వేడుక రిసెప్షన్‌కు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిన్న ఢిల్లీలో పర్యటించారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిన్ అపరేష్ కుమార్ సింగ్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు ఆయన హాజరయ్యారు. ఢిల్లీలో జరిగిన ఈ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకే సీఎం రేవంత్ రెడ్డి నిన్న ఉదయం హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. సాయంత్రం జరిగిన రిసెప్షన్‌లో పాల్గొన్నారు.

భగీరథ్ లొంగిపోయారు..
విచారణ రాష్ట్ర పోలీసుల పరిధిలోనే ఉంది: కిషన్‌రెడ్డి



బండి భగీరథ్ ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. భగీరథ్ పోలీసుల ఎదుట లొంగిపోయారని తెలిపారు. ఈకేసు విచారణ ఏదైనా ఉంటే పూర్తిగా తెలంగాణ పోలీసుల పరిధిలో ఉంటుందని స్పష్టం చేశారు.

భారత్‌కు చేరుకున్న మరో ఎల్‌పీజీ ట్యాంకర్

మరో ఎల్‌పీజీ ట్యాంకర్ భారత్‌కు చేరుకుంది. మే 13న హోర్ముజ్ జలసంధిని దాటిన ఈ ట్యాంకర్ తాజాగా కాండ్లా పోర్టుకు చేరుకుంది. ఇంటర్నెట్ డెస్క్: మరో ఎల్‌పీజీ ట్యాంకర్ భారత్‌కు తాజాగా చేరుకుంది. 23 వేల టన్నుల ఎల్‌పీజీ గ్యాస్‌తో వచ్చిన ట్యాంకర్ గుజరాజ్‌లోని కాండ్లా పోర్టుకు చేరుకుంది. మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉన్న ఈ ట్యాంకర్ మే 13న హోర్ముజ్ జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.మరోవైపు, పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు పెరగడంతో భారత్‌పై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. దేశీయంగా ఇంధన ధరలు పెరగడంతో ఆహార ఉత్పత్తుల ధరలు కూడా పెరిగాయి. కమర్షియల్ సిలిండర్ ధరల పెంపుతో పలు రెస్టారెంట్స్‌లో ఆహారాల ధరలు 47 శాతం మేర పెరిగినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేశంలోని ఫారెక్స్ నిల్వలు కాపాడుకునేందుకు ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఇంధన వినియోగంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శుక్రవారం ప్రధాని మోదీ యూఏఈలో పర్యటించారు. దేశీయంగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వల పెంపు, రక్షణ రంగం సహకారం, దీర్ఘకాలిక ఎల్‌పీజీ సరఫరా దిశగా పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

నీట్ పేపర్ లీక్ కేసు.. ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ సూటి ప్రశ్నలు..

నీట్ యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి నిప్పులు చెరిగారు. ప్రధాని మోదీకి పలు ప్రశ్నలు సంధిస్తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఢిల్లీ: నీట్ యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. పేపర్ లీక్ ఘటనపై ప్రతిపక్ష పార్టీలు, విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై నిప్పులు చెరిగారు. తాజాగా ప్రధాని మోదీకి మరోసారి పలు ప్రశ్నలు సంధిస్తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా సంబంధిత కేంద్ర మంత్రి రాజీనామా చేయకపోవడం, ప్రధాని మౌనంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.'నీట్ 2024 పేపర్ లీక్ అయింది. పరీక్ష రద్దు కాలేదు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయలేదు. సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. ఘటనపై నిజానిజాలు తేల్చేందుకు కేంద్రం కమిటీని కూడా ఏర్పాటు చేశారు. నీట్ 2026లోనూ పేపర్ లీక్ అయింది. పరీక్ష రద్దు అయింది. అయినా సంబంధిత కేంద్ర మంత్రి రాజీనామా చేయలేదు. సీబీఐ మళ్లీ దర్యాప్తు చేస్తోంది. మరో కమిటీని ఏర్పాటు చేయనున్నారు.మోదీ గారూ.. దేశం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతోంది. వాటికి సమాధానం చెప్పండి. పేపర్ లీక్ ఘటనలు పదేపదే ఎందుకు జరుగుతున్నాయి?. ఈ పరీక్షా పత్రాల లీక్‌పై మీరు ఎప్పుడూ ఎందుకు మౌనం వహిస్తున్నారు?. పదేపదే విఫలమవుతున్న విద్యాశాఖ మంత్రిని ఎందుకు తొలగించడం లేదు?' అంటూ ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు.

బండి సంజయ్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి: కేటీఆర్

పోక్సో చట్టం కింద బండి భగీరథ్ అరెస్ట్ అయిన నేపథ్యంలో ఈ కేసు నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని ప్రధాని మోదీని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు.హైదరాబాద్, మే 17: పోక్సో చట్టం కింద బండి భగీరథ్ అరెస్ట్ అయిన నేపథ్యంలో ఈ కేసు నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని ప్రధాని మోదీని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎల్ బీ నగర్‌లో నిర్వహించిన 'నా బూత్.. నా భవిష్యత్తు' కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. ప్రధాని మోదీ 'బేటీ పడావో.. బేటీ బచావో' అంటున్నారన్నారు. కేవలం ఇది నినాదాలకే పరిమితమైతే న్యాయం జరగదని పేర్కొన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారి కేంద్రమంత్రి కుమారుడి మీద లుకౌట్ నోటీస్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని చెప్పారు.బండి సంజయ్‌ను కేంద్రమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయకపోతే ఈ కేసు విచారణ సజావుగా జరిగే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తప్పు చేసిన కొడుకుని తొమ్మిది రోజులు దాచి పెట్టారంటూ కేంద్రమంత్రి సంజయ్‌పై ఆయన నిప్పులు చెరిగారు. సంజయ్ లాంటి వ్యక్తి పదవిలో కొనసాగడం తెలంగాణకే కాదు.. భారతదేశానికి కూడా అవమానకరమన్నారు. కేంద్ర మంత్రి కొడుకు మైనర్ బాలికకు అన్యాయం చేశాడని విమర్శించారు. మైనర్ బాలిక తల్లిదండ్రుల్ని స్వయాన కేంద్ర మంత్రి భయభ్రాంతులకు గురిచేశారని గుర్తు చేశారు.ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. హనీ ట్రాప్ అని, మీడియాను మనీ ట్రాప్‌లో వేసి.. సీఎం రేవంత్, కేంద్ర మంత్రి బండి సంజయ్.. ఇద్దరూ మీడియాలో వార్తలు రానీవ్వకుండా చేశారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి పదవి నుంచి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే తన మీద అఘాయిత్యం జరిగినా ముందుకు వచ్చే ధైర్యం ఏ ఆడబిడ్డ చేయదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే బండి సంజయ్‌ను కేంద్రమంత్రి పదవి నుంచి తొలగించి.. ఈ కేసు విచారణను నిష్పక్షపాతంగా జరిపించాలని కేంద్రానికి ఆయన స్పష్టం చేశారు.

కేంద్రమంత్రి ఎన్ని రకాలుగా బెదిరింపులు, ఒత్తిళ్లు తెచ్చినా బాధిత బాలికకు తల్లి అండగా నిలబడిందన్నారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి ఇద్దరూ కుమ్మక్కై ఆ అమ్మాయికి అన్యాయం చేయాలనుకున్నా.. ఆ తల్లిదండ్రులు వెనకడుగు వేయలేదని తెలిపారు. బాలిక తరపున పోరాటం చేసిన బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగానికి ఈ సందర్భంగా కేటీఆర్ అభినందనలు తెలియజేశారు. బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కూడా ఈ కేసులో చాలా గట్టిగా కొట్లాడారని గుర్తు చేశారు. బండి భగీరథ్ లొంగిపోయాడు, అరెస్టయ్యాడంటూ డ్రామా నడుస్తున్నదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు.

భగీరథ్ లొంగిపోయారు.. విచారణ రాష్ట్ర పోలీసుల పరిధిలోనే ఉంది: కిషన్‌రెడ్డి

బండి భగీరథ్ ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. భగీరథ్ పోలీసుల ఎదుట లొంగిపోయారని తెలిపారు. ఈకేసు విచారణ ఏదైనా ఉంటే పూర్తిగా తెలంగాణ పోలీసుల పరిధిలో ఉంటుందని స్పష్టం చేశారు.హైదరాబాద్, మే 17: బండి భగీరథ్ ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి (ఖఱంష్ట్రుఅ =వససఎ) స్పందించారు. భగీరథ్ పోలీసుల ఎదుట లొంగిపోయారని తెలిపారు. ఈకేసు విచారణ ఏదైనా ఉంటే పూర్తిగా తెలంగాణ పోలీసుల పరిధిలోనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈరోజు (ఆదివారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. బండి సంజయ్ మంత్రి పదవిలో కొనసాగుతారా..? లేదా అనే దానిపై తాను కామెంట్ చేయలేనని చెప్పుకొచ్చారు. పచ్చిమబెంగాల్ పర్యటనలో భాగంగా అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్‌లను ఆ రాష్ట్ర పోలీసులు గతంలో అడ్డుకున్నారని ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వాలకు అంతటి స్వతంత్ర వ్యవస్థ ఉంటుందని.. భగీరథ విషయంలో ఎలాంటి విచారణ అయిన చేయొచ్చని కిషన్‌రెడ్డి తేల్చిచెప్పారు.

జూన్ 2 నుంచి కొత్త పెన్షన్లు: మంత్రి వివేక్ వెంకటస్వామి

ఈ ఏడాది జూన్ 2వ తేదీ నుంచి కొత్త పెన్షన్లను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ హయాంలో ఒక్క పెన్షన్ కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.నల్లగొండ, మే 17 ఈ ఏడాది జూన్ 2వ తేదీ నుంచి కొత్త పెన్షన్లను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి (వీఱఅఱర్‌వతీ ఎఱజవని ఎవఅఎఝ్ఝ రాఝఎఎ) వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ హయాంలో ఒక్క పెన్షన్ కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈరోజు (ఆదివారం) మిర్యాలగూడలో మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోడి రెక్క శౌరి అంత్యక్రియలో పాల్గొని నివాళులు అర్పించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొన్నారు.ధాన్యం కొనుగోలులో తమ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో అందించి పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మిర్యాలగూడ, నకిరేకల్‌లలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేస్తామని.. ఇందుకు సంబంధించిన పనులను త్వరలో ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. కార్మికుల రక్షణ కోసం ఆయా ఫ్యాక్టరీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఫార్మారంగంలో ప్రమాదాల నివారణకు నూతన విధివిధానాల ఏర్పాట్లకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

పార్టీలకతీతంగా ఊరు క్షేమం కోరుకునే కోరుట్ల కౌన్సిలర్లకు సలాం - డాక్టర్ పేట భాస్కర్

ముచ్చటగా 30 మంది కౌన్సిలర్లు గడి స్థలాల్లో విఎల్టీల రద్దుకై సంతకాలు....

కోరుట్ల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, మే 18 :

పురాతన కోరుట్ల గడి స్థలాలు కాపాడుకోవడం మనందరి బాధ్యత అని వాటిపై నకిలీ దస్తావేజులతో అక్రమంగా వేసిన విఎల్టీలను రద్దు చేయవల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చేపట్టిన నిరసన దీక్షలు, రాస్తారోకో, సంతకాల సేకరణలో సహకరించి విఎల్టీలను రద్దు చేయాలని సంతకాలు చేసిన 30 మంది కౌన్సిలర్లకు కోరుట్ల ప్రజల పక్షాన సలాం చేస్తున్నామని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆనందం వ్యక్తం చేశారు.ఆదివారం నాడు సంతకాలు చేసీన 29 వ వార్డు కౌన్సిలర్ యాటం పద్మా కర్ణకర్, 4వ వార్డు కౌన్సిలర్ తెడ్డు శ్రీజ విజయ్, 9 వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల రమేష్ లు ముగ్గురు కౌన్సిలర్ లతో ముప్పై మార్క్ చేరుకుందని ఇంకా ముగ్గురు కౌన్సిలర్లు సంతకాలు చేస్తే కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ ల సంఖ్య 33 మంది మొత్తం కౌన్సిలర్ లు ఒక పనికి మాలిన అధికారి తప్పిదాన్ని ప్రజలతో పాటు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజేపి కౌన్సిలర్లు తమ సంతకాలతో పూర్తి స్థాయిలో వ్యతిరేకించడం నిజంగా అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చరిత్ర సృష్టించారని చెప్పక తప్పదు...ఇక గడి బురుజుల స్థలాల్లో వేసిన విఎల్టీలను ప్రత్యేక కౌన్సిల్ సమావేశం ద్వారా రద్దు చేయాలని ఆ స్థలాల్లో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అక్కడ మార్కెట్ యార్డు, పార్కు, మైసమ్మ దేవాలయం నిర్మాణంతో పాటు కోనేరును, బురుజులను అభివృద్ధి చేసి కోరుట్ల ప్రజలు ఆకాంక్షలను నేరవేర్చాలని అధికారులను, ప్రజా ప్రతినిధులను పేట భాస్కర్ కోరారు.

ఈ సంతకాల సేకరణలో అఖిలపక్ష ప్రజా సంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, ఎం డి ముజాహిద్, చింత భూమేశ్వర్, తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు,సుతారి రాములు, షాహెద్ మహ్మద్ షేక్, కుంచెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



జూలై 7,న 32, వ ఎం ఆర్ పి ఎస్., ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం.

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ మే 18:

జిల్లా కేంద్రంలోని స్థానిక మాదిగ సంఘ భవనం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, అన్ని అనుబంధ విభాగాల అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎంఎస్పీ, జగిత్యాల జిల్లా అధ్యక్షులు హాజరై గంగారం మాదిగ మాట్లాడుతూ "పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు "గో టూ విలేజ్" కార్యక్రమన్నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందరూ పని చేయడానికి సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికీ మన ప్రజల్లో నిరక్షరాస్యులే ఎక్కువ మంది ఉన్నారని చిన్న చిన్న ఇబ్బందులు మన వారికే ఎక్కువ ఎదురవు తుంటాయని అందులో మన వారు ఎక్కువ మంది పేదలే గనక ఆర్థిక ఇబ్బందులు మనవారిని మరింత ఎక్కువగా ప్రభావితం చేస్తాయని అన్నారు..ఈ పరిస్థితులను అధిగమించి మన పిల్లల చదువు మధ్యలో ఎక్కడా ఆపకుండా చూడాల్సిన బాధ్యత మన మీదనే ఉందని అందుకోసం నిరక్షరాస్యులైన మన తల్లిదండ్రులను అలాగే మన పిల్లలను సమావేశపరిచి వారిని చైతన్యం చేయడం మీద దృష్టి పెట్టాలని వారు అన్నారు... ఎస్సీ వర్గీకరణ సాధించాం గనుక ఆ ఫలాలు సంపూర్ణంగా విద్య, ఉద్యోగ రంగాలలో మనం మనవారికి అందేలా చేయడం మన ప్రధాన కర్తవ్యం అని వారు అన్నారు.. అందుకోసం మనకున్న ఎం.ఆర్ పిఎస్. అన్ని అనుబంధ విభాగాల నాయకత్వం గ్రామాలకు తరలాలని అందుకే "గోటు విలేజ్" కార్యక్రమాన్ని నిర్వహిద్దామని వారు అన్నారు...గ్రామ స్థాయిలో ఉద్యమ నిర్మాణం బలోపేతం చేద్దాం దిమ్మెలు లేని గ్రామాల్లో నూతన దిమ్మెలను నిర్మిద్దాం..అలాగే జులై 7, ఎమ్మార్పిఎస్, ఆవిర్భావ దినోత్సవాలని ఘనంగా నిర్వహించడానికి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం.జె.ఎఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెళ్లి లక్ష్మణ్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్,మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, బొల్లె అనిల్, జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారపు దివాకర్, జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు, మాట్ల బుచ్చయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి మీసాల సాయిలు, మండల అధ్యక్షులు బండారి నరేష్, ధోనిపాల శంకర్, చెవులమద్ది రమేష్, మారంపల్లి శంకర్, నారపాక ప్రభాకర్, నరపాక దుబ్బయ్య, రాపెళ్లి నవీన్ మోతే సుధాకర్, రాపేల్లి నవీన్, బాపూరపు గంగారం, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి నక్క సతీష్, తదితరులు పాల్గొన్నారు....



మణి సాక్షి
MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

ఇందిరమ్మ ఇండ్లకు కేంద్రవాటా కోసం ఎదురు చూస్తున్నాం

- కేంద్రం ఇవ్వకపోతే మేమే భరిస్తాం
- 15-20 రోజుల తర్వాత ఇండ్లకు ఆపిన మొత్తాన్ని విడుదల చేస్తాం
- జూన్ 2న రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ప్రారంభం
- ఈనెల చివరిలోగా భూముల ధరల సవరణ
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.....

హైదరాబాద్ (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి మే 18.



రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద కేంద్ర ప్రభుత్వ వాటాగా రావలసిన నిధుల కోసం ఈ ఏడాది మార్చి నుంచి ఎదురుచూస్తున్నామని, కేంద్రం ఒక్కో ఇంటికి సుమారు 1లక్షా13 వేల రూపాయిల వాటా విడుదల కావాల్సి ఉందని కేంద్రం నుంచి నిధుల వస్తాయన్న నమ్మకంతో ఇందిరమ్మ లబ్దిదారులకు ఫైనల్ బిల్ ఆపడం జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇప్పటి వరకు కేంద్రం నుంచి గ్రామీణ ప్రాంతానికి ఒక ఇల్లు కూడా మంజూరు కాలేదని తెలిపారు. తన ఛాంబర్‌లో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధుల కోసం పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు తాను కూడా ప్రాతినిధ్యం చేశామని చెప్పారు. ఆ నిధుల విడుదల కోసం ప్రయత్నిస్తూ మరోవైపు ప్రస్తుతం పూర్తయిన ఒక్కో ఇంటికి 1.60 లక్షల రూపాయిలను తాత్కాలికంగా ఆపామని , ఒకవేళ కేంద్రం మరో 15-20 రోజుల్లోగా విడుదల చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే భరించి లబ్దిదారులకు నిధులు అందజేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో తొలివిడత మూడున్నర లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా ఇంతవరకు సుమారు 1.32 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని, జూన్ నెలాఖరుకల్లా 68-72 వేల ఇండ్లు శ్లాబ్‌ల నిర్మాణం పూర్తవుతుందన్నారు.

రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 2న ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తారని తెలిపారు. 2వ విడత మంజూరులో వివిధ రకాల వెసులుబాట్లను కల్పిస్తామని అన్నారు. గోడలు, బేస్‌మెంట్ లెవెల్, శ్లాబ్ వరకు ఉన్న గోడలు, శ్లాబ్ లేని ఇండ్లకు కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఒక్కో నియోజకవర్గానికి ఎన్ని ఇండ్లు మంజూరు చేయాలనే అంశాన్ని కూడా ఈనెల 21న క్యాబినెట్‌లో చర్చించి ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

గత 25 రోజులుగా రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల పరిధిలో రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ ఉ రిజిస్ట్రేషన్ , సర్వే అంశాలపై విస్తృతంగా చర్చించాం. ప్రజా ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరించి కొన్ని విషయాలపై అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకొని పరిష్కరించాం.

ఈ సారి ప్రత్యేకంగా కలెక్టర్లు లేదా అదనపు కలెక్టర్లు, డిఎఫ్ఓలను సమావేశపరిచి రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దులపై చర్చించి రోవర్ల సాయంతో సరిహద్దుల గుర్తింపుపై ఒక అవగాహన కల్పించాం. సరిహద్దులను కచ్చితంగా ఖరారు చేసేలా ఆదేశించాం. 1/70 సమస్యపై కూడా చర్చించాం. రాష్ట్రంలో కొన్ని దశాబ్దాల నుంచి రెవెన్యూ ఫారెస్ట్ మధ్య భూ సరిహద్దు వివాదాలు ఉన్నాయని వీటి పరిష్కారానికి జయింట్ సర్వే నిర్వహించి శాశ్వ పరిష్కారం చూపబోతామన్నారు.

రాష్ట్రంలో ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సమగ్ర సర్వే కార్యక్రమం చేపడతాం. రిజిస్ట్రేషన్ల సమయంలో సర్వర్ల డౌన్ అంశంపై దృష్టి సారించి కొత్త సాఫ్ట్ వేర్ ఏర్పాటుకు టెండర్లు పిలిచాం. సుమారు 14.08 కోట్లతో టెండర్ ఖరారు అయింది. మరో 3-4 నెలల్లో ఈ సమస్య తీరుతుంది. గత ప్రభుత్వహయాంలో అసంపూర్తిగా ఉండిపోయిన 2బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి పాతరేట్లతో పూర్తి చేసేలా కాంట్రాక్టర్లను కోరాం. అత్యధిక శాతం ఈ పనుల పూర్తికి ముందుకు రానందున లబ్దిదారులను ఎంపిక చేసి వారికే మిగిలిన మొత్తాన్ని ఇస్తూ వారిచేతనే పూర్తిచేయించేలా నిర్ణయించాం. ఈమేరకు ఈనెలాఖరులోగా ఇటువంటి ఇండ్లను గుర్తించేలా కలెక్టర్లకు ఆదేశాలిచ్చాం.పలు ప్రాంతాల్లో పదికిపైగా ఇండ్లు కలిగిన టవర్లను గుర్తించి వాటికి పాలకవర్గాన్ని



ఏర్పాటు చేస్తూ, వాటి దిగువ కమర్షియల్ షాపులను లీజుకు బదులు పూర్తిగా బహిరంగ వేలంలో విక్రయించి ఆ మొత్తాన్ని ప్రభుత్వ ప్రాతినిధ్యం కలిగిన పాలక వర్గం ఎకౌంట్‌లో వేయాలని నిర్ణయించాం. రాష్ట్రంలో భూముల ధరలను సవరించాలని కొన్ని ప్రాంతాల వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది.దీనికి అనుగుణంగా ఈనెల చివరిలోగా భూముల ధరలను సవరించి అమలులోకి తీసుకువస్తామని వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 2022 సంవత్సరంలో ఆరునెలలు తిరగకుండానే రెండు సార్లు భూముల ధరలను అశాస్త్రీయ పద్ధతిలో పెంచారని అన్నారు.ఆర్థిక నిపుణులైన అరవింద్ సుబ్రహ్మణ్యం సలహాలు, సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషించి భూముల ధరలను సవరిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు సుమారు 38 వేల ఇండ్లకు లబ్దిదారులను ఖరారు చేసింది. తర్వాత ఏడాది పాటు సైంటిఫిక్‌సర్వే నిర్వహించగా వీరిలో సుమారు 16వేల మంది అసలు ఆ ఇండ్లలో దిగలేదని తేలింది. హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో ఉంటూ రోజూ సుమారు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించలేని పేదలకు వారు ఉన్న ప్రాంతాలకు సమీపంలోనే ఇండ్లను కేటాయించాలని నిర్ణయించాం. అర్హులను ఎంపిక చేసి యుద్ధ ప్రాతిపదికన కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. జిహెచ్ ఎంసీ పరిధిలో మూడు కార్పోరేషన్లలో పేదలకు ఇండ్ల సౌకర్యం కల్పిస్తాం.ఒకే స్థలంలో అన్నదమ్ములు ఇందిరమ్మ ఇండ్లను వన్ ప్లస్ వన్ పద్ధతిలో కట్టుకునే అవకాశాలను పరిశీలిస్తున్నాం. సుమారు 40-50 ఏళ్ల క్రితం కట్టిన వాంబే,ఎన్ ఆర్ జే ఎ ఎం ఎస్ తదితర కాలనీల్లో ఇండ్లు కూలిపోయే స్థితికి చేరుకుంటున్నాయి. వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు పరిశీలిస్తున్నాం.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్దిదారులు స్థానికంగా ఇసుకను ఉచితంగా పొందేలా, ఎర్త్ ఫిల్లింగ్ కుకూడా మట్టిని పొందేలా అవకాశం ఇవ్వాలని, ఎటువంటి అభ్యంతరాలు తెలుపకూడదని అధికారులను ఆదేశించాం.గతంలో ప్రైవేటు భూములను సేకరించి ఇండ్ల నిర్మాణానికి లేఅవుట్‌లు వేశారు. వాటిలో కొన్ని ఖాళీలు ఉన్నాయి, మరికొన్ని చోట్ల కబ్జాకు గురయ్యాయి. ధరణి కారణంగా గతంలో భూమి అమ్మిన వ్యక్తి పేరిటే మళ్లీ సదరు భూమి ఉన్నట్లు రావడంతో సమస్యలు మొదలయ్యాయి. ఇటువంటి అంశాలపై సమగ్రనివేదిక ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించాం. కబ్జాదారులను , ప్రభుత్వ భూమిని వదిలే ప్రసక్తే లేదు. అవసరమైన చోట ప్రభుత్వ భూములకు ప్రహారీతో రక్షణ కల్పిస్తాం.పాలేరు నియోజకవర్గాన్ని 20 వేల ఓటర్ల చొప్పున 14 క్లస్టర్‌లుగా విభజించి ఇప్పటి వరకు 13 ప్రాంతాలలో ప్రజా దర్బార్ నిర్వహించాం. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో అత్యధికంగా 52 శాతం ఇందిరమ్మ ఇండ్ల కోసమే ఉన్నాయి. తర్వాత స్థానంలో ధరణి వల్ల ఏర్పడిన భూ సమస్యలు,ఆసరా పెన్షన్లు, గృహలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, రేషన్ కార్డులలో కుటుంబీకుల పేర్ల చేర్పు వంటివి ప్రాధాన్యతా క్రమంలో ఉన్నాయన్నారు. ఆసరా పెన్షన్ల విషయంలో ప్రభుత్వం కచ్చితమైన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసిన

మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొంతం రాజం.....

కోరుట్ల(మణి సాక్షి) న్యూస్ 18 రిపోర్టర్ గిన్నెల శ్రీకాంత్



కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గత21 సంవత్సరాల సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2005 సంవత్సరంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ రావు ప్రోద్బలంతో అప్పటి శాసనసభ్యులు మాజీమంత్రి దివంగత జువ్వడి రత్నాకర్ రావు తనను కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించారని ఇందుకు రాష్ట్ర వేలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వడి నరసింగ రావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు జువ్వాడి చంద్రశేఖర రావు లు ఎంతగానో సహకరించార ని నాటి నుండి నేటి వరకు వారి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీకి తన చేతనైనంత సేవ చేశానని మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసి వీలైనంత మేరకు ముందుకు తీసుకెళ్లాన ని అన్నారు అదేవిధంగా 2014 సంవత్సరంలో కోరుట్ల జడ్పిటిసిగా నా భార్య శ్రీమతి కొంతం రాజు ను పెద్దలు పార్టీ అభ్యర్థిగా నిర్ణయించి పోటీ చేయించారని ఆమె గెలుపుకు సహకరించిన పార్టీ నాయకులు కార్యకర్తలను తాను ఎప్పటికీ మర్చిపోనని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు జడ్పిటిసిగా ఉన్న కాలంలో మాకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలుతెలుపున్నని అన్నారు అదేవిధంగా పాత్రికేయ సోదరులు ఈ 21 సంవత్సరాల కాలంలో ఎంతో సహకరించార ని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పన్నాల అంజిరెడ్డిని నియమించారని నూతన అధ్యక్షుడికి నా సంపూర్ణ సహకారం అందిస్తానని అన్నారు నాకు సహకరించిన పెద్దలు దివంగత నేత మాజీమంత్రి జువ్వడి రత్నాకర్ రావుకు రుణపడి ఉంటాన ని అదేవిధంగా జువ్వడి నర్సింగరావు కృష్ణారావు చంద్రశేఖర రావు కోరుట్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ రావులకు సహకరించిన అధికారులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాత్రికేయ సోదరులందరికీ కూడా మరొకసారి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు

గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాట్లు చేసుకోవాలి

సిఐ కె.లక్ష్మీనారాయణ....

కోరుట్ల (మణి సాక్షి) న్యూస్ 18 రిపోర్టర్ గిన్నెల శ్రీకాంత్ కోరుట్ల మండలం

విలేజ్ విసిటింగ్ లో భాగంగా, ఐలాపూర్ గ్రామంలో సందర్శించి అక్కడ గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ క్రైమ్స్ గురించి మాదక ద్రవ్యాల వినియోగం రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల కోసం గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు దాని ఆవశ్యకత గురించి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడి వారు వద్ద నుండి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకొని వారితో అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది,
ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం. చిరంజీవి గ్రామ సర్పంచ్ దేవనపల్లి రామకృష్ణ గ్రామ సభ్యులు పాల్గొనడం జరిగింది.





జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ టాపర్‌గా గోవిందారం విద్యార్థి ఘనత....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ మే 18 :

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సముదాయ కార్యాలయాలో నిర్వహించిన విద్య వారోత్సవాల్లో భాగంగా, జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ టాపర్‌గా నిలిచిన మేడిపల్లి మండలం గోవిందారం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థి పిట్టల నవదీప్‌ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ.10,000 నగదు ప్రోత్సాహకంతో పాటు మెమెంటో అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్. డీఈఓ రాము విద్యార్థిని అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యల్ల మధుసూదన్ రెడ్డి పాల్గొని విద్యార్థి ప్రతిభను ప్రశంసించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు అష్పాక్ హుస్సేన్ పీడీ ప్రశాంత్ పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థి జిల్లా స్థాయిలో స్పోర్ట్స్ టాపర్‌గా నిలవడం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం.. రెండు కోచ్‌లు దగ్ధం..

హైదరాబాద్ (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అఫ్రోజ్ ఖాన్ : మే 18



రాజస్థాన్‌లోని కోటా రైల్వే స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారుజామున రాజధాని ఎక్స్‌ప్రెస్ రైల్లో అగ్ని ప్రమాదం సంభవించింది. తిరువనంతపురం నుంచి ఢిల్లీ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ రైల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. రైలు వేగంగా వెళ్తున్న సమయంలో ఒక బోగీలో మొదలైన మంటలు.. క్షణాల వ్యవధిలోనే పక్కనే ఉన్న మరో బోగీలోకి కూడా వ్యాపించాయి. ప్రమాద సంకేతాన్ని సకాలంలో గమనించిన లోకో పైలట్.. రైల్వే సిబ్బంది వెంటనే అప్రమత్తమై రైలును నిలిపివేశారు. తిరువనంతపురం నుంచి హజ్రత్ నిజాముద్దీన్‌కు బయలుదేరిన రాజధాని ఎక్స్‌ప్రెస్ (12431).. మధ్యప్రదేశ్‌లోని రత్లాం స్టేషన్ నుంచి కదిలింది. రైలు ఆలోట్ - విక్రమ్‌గఢ్ రైల్వే స్టేషన్ల మధ్యలో వెళ్తుండగా.. తెల్లవారుజామున రైలులోని డీ-1 కోచ్‌లో మొదట మంటలు వ్యాపించాయి. చూస్తుండగానే మంటలు మరో కోచ్‌కి కూడా విస్తరించినట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు అలుముకోవడంతో ప్రయాణికులు ప్రాణభయంతో కేకలు వేశారు. అప్రమత్తమైన సిబ్బంది.. వెంటనే రైలును నిలిపివేసి, ప్రయాణికులను సురక్షితంగా కిందికి దించారు. రెస్క్యూ బృందాలు, అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగాయి. మంటలు వ్యాపించిన రెండు బోగీలను రైలు నుంచి వేరు చేశారు. రైల్వే సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది..

కేరళ కు సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అఫ్రోజ్ ఖాన్ : మే 18



కేరళ సీఎం ప్రమాణస్వీకారానికి హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలంగాణ ముఖ్యమంత్రి ఇవాళ సాయంత్రం కేరళకు బయలుదేరనున్నారు. రేపు తిరువనంతపురంలో నిర్వహించనున్న కేరళ నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి కూడా హాజరుకానున్నారు. కేరళ రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. దేశవ్యాప్తంగా పలువురు ముఖ్యమంత్రులు, కేంద్ర రాష్ట్ర స్థాయి ప్రముఖ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో తిరువనంతపురంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరు కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కేరళ పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి రేపు తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా విద్యా వారోత్సవములు.....

జగిత్యాల(మణి సాక్షి) న్యూస్ మే 18:"

99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యా వారోత్సవములు తేదీ 11 -5 -26 నుండి 17-5 -26 రోజు వరకు నిర్వహిస్తున్న సందర్భంలో భాగంగా తేదీ 17 -5 -26 ను "విద్యా విజయోత్సవము" కార్యక్రమాన్ని ఐడిఓసి జగిత్యాల కలెక్టరేట్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎస్ఎస్సి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాలోని ముగ్గురు టాపర్ లకు 1.జాహ్నవి -580 మార్కులు, మోడల్ స్కూల్ కోరుట్ల ,2. ప్రణీత జడ్పిహెచ్ఎస్ గోధూర్ -578 మార్కులు ,3. సాయి చరణ్ 578 మార్కులతో జడ్పీహెచ్ఎస్- మోహన్ రావు పేట విద్యార్థులకు ఇంటర్మీడియట్ లో విద్యార్థులు నలుగురికి 1. డి.రుచిత 2.కే ఆశ్రిత 3 .కే విష్ణువర్ధన్ 4 ఎస్.శృతి లకు జిల్లా స్పోర్ట్స్ విభాగంలో జాతీయస్థాయిలో రాణించిన ముగ్గురు విద్యార్థులు 1బి. శ్రీ వర్షిని 2.సిహెచ్ రిత్విక 3.పి.నవదీప్ విద్యార్థులకు ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అభినందించటంతో పాటు ప్రభుత్వం తరఫున పదివేల రూపాయల (10000=00)నగదు బహుమతిని ,మెమెంటోను ప్రశంసా పత్రాన్ని బహుకరించి అభినందించడం జరిగింది. భవిష్యత్తులో ఇంకా ఉత్తమంగా రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించినారు. కార్యక్రమానికి హాజరైన అతిథి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఎస్సిలో రాష్ట్రంలోనే నాలుగవ స్థానాన్ని రెండు సంవత్సరాలుగా నిలుపుకోవడం మంచి పరిణామమని తెలిపినారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపినారు .విద్యకై రాష్ట్ర ప్రభుత్వం చాలా శ్రద్ధ కనబరుస్తుందని తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు జరుపుకోవడం విద్యాశాఖకు మంచి ప్రోత్సాహంగా ఉంటుందని భవిష్యత్తులో మరింత రాణించుటకై దోహదం పడతాయని తెలిపినారు .ఇదే సందర్భంలో సాంఘిక సంక్షేమ శాఖ ఎం జి బి పి. గురుకుల పాఠశాలల నుండి ఎస్ ఎస్ సి. లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూడా మంత్రి అభినందనలు ఇస్తూ ప్రశంస పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్. దినేష్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి , సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు ,వివిధ మండలాల విద్యాధికారులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు తల్లిదండ్రులు, స్థానిక కౌన్సిలర్ బోయినపల్లి ప్రశాంత రావు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్....

.

జగిత్యాల (మణి సాక్షి) కలెక్టరేట్ న్యూస్ మే 18:



జగిత్యాల జిల్లా మండలాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు వారం రోజుల్లో సన్మానం ప్రతి హైస్కూల్ పరిధిలో టాపర్ విద్యార్థుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలిలి ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్దులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ఆదివారం "99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యా వారోత్సవములు తేదీ 11 -5 -26 నుండి 17-5 -26 రోజు వరకు నిర్వహిస్తున్న సందర్భంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా వారోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తుందని తెలిపారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు ఇంత మంచి మార్కులు సాధించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ ఫలితాల సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో ఇంకా ఉత్తమంగా రాణించి జిల్లాకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించినారు. గత రెండు సంవత్సరాలుగా విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో రిన్నోవేషన్ పనులు, టాయిలెట్లు, అదనపు తరగతి గదులు, తాగునీటి సదుపాయాలు, చిన్నపాటి మరమ్మత్తులు వంటి అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి పూర్తి చేశారని అన్నారు. ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మరింత గుర్తింపు లభించడంతో పాటు ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు చేసిన కృషి సమాజానికి తెలియజేసే అవకాశం ఉంటుందని అన్నారు. వచ్చే ఏడాది సన్మానించే విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని కలెక్టర్ సహా ఉన్నతాధికారులను సూచించారు. ప్రతి హైస్కూల్ పరిధిలో మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఇంటర్ చదివే దశలో కొంతమంది విద్యార్థులు చెడు అలవాట్లకు గురయ్యే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఎస్సిలో రాష్ట్రంలోనే నాలుగవ స్థానాన్ని రెండు సంవత్సరాలుగా నిలుపుకోవడం మంచి పరిణామమని తెలిపినారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపినారు .విద్యకై రాష్ట్ర ప్రభుత్వం చాలా శ్రద్ధ కనబరుస్తుందని తెలియజేశారు. గత ఏడాదితో పోల్చితే ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. అనంతరం పదవ తరగతిలో మంచి ఫలితాలు ఎస్ఎస్సి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాలోని ముగ్గురు టాపర్ లకు 1.జాహ్నవి -580 మార్కులు, మోడల్ స్కూల్ కోరుట్ల ,2. ప్రణీత జడ్పిహెచ్ఎస్ గోధూర్ -578 మార్కులు ,3. సాయి చరణ్ 578 మార్కులతో జడ్పీహెచ్ఎస్- మోహన్ రావు పేట విద్యార్థులకు ఇంటర్మీడియట్ లో విద్యార్థులు నలుగురికి 1. డి.రుచిత 2.కే ఆశ్రిత 3 .కే విష్ణువర్ధన్ 4 ఎస్.శృతి లకు జిల్లా స్పోర్ట్స్ విభాగంలో జాతీయస్థాయిలో రాణించిన ముగ్గురు విద్యార్థులు 1బి. శ్రీ వర్షిని 2.సిహెచ్ రిత్విక 3.పి.నవదీప్ విద్యార్థులకు వచ్చాయని అక్కడితో సంతృప్తి చెందకుండా, ఇంటర్మీడియట్‌లో తమ ఆసక్తికి అనుగుణమైన కోర్సుల్లో చేరి మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఎం జి బి పి. గురుకుల పాఠశాలల నుండి ఎస్ ఎస్ సి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూడా మంత్రివర్యులు అభినందనలు ఇస్తూ ప్రశంస పత్రం అందజేశారు.ఈ విద్యార్థులు ఇతరులకు స్ఫూర్తిగా నిలిచేలా ఎదగాలని ఆకాంక్షించారు.జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన గణనీయంగా మెరుగుపడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము , జిల్లా ఇంటర్మీడియట్ నారాయణ , డి ఆర్ డి ఓ. రఘువరన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్. దినేష్ , జిల్లా స్థాయి అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు ,వివిధ మండలాల విద్యాధికారులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, తల్లిదండ్రులు, స్థానిక కౌన్సిలర్ లు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.